నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 05 జనవరి 2024 పేజీలు 8


బస్సుయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

- డిప్యూటీ సీఎం నారాయణస్వామి
- అణచివేత వర్గాలకు ఆత్మ విశ్వాసం ఇచ్చారు : ఎంపీ గురుమూర్తి
- కులవివక్ష లేకుండా చేయాలన్నదే జగనన్న తపన : కర్నూలు ఎంపీ సంజీవకుమార్
- సంక్షేమానికి, అభివృద్ధికి జగన్ పాలనే సూచిక : ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- జగనన్న పాలన ఓ సామాజిక విప్లవం : కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్

2లో

# పేదరికం లేకుండా చేయాలన్నదే జగనన్న లక్ష్యం


ఐక్యత చాటుతున్న నాయకులు

## పల్లె పొమ్మంది.. పట్నం రమ్మంది...

- పొట్ట చేతబట్టుకొని పట్టణాలకు బయలుదేరిన కూలీలు
- తీవ్ర వర్షాభావ పరిస్థితులే కారణం
- మండలం నుంచి 20 కుటుంబాలు వలసబాట

**కౌతాళం, మేజర్‌న్యూస్:** పల్లెటూళ్లు అంటేనే పిల్లాజల్లా... గొడ్డూ గోద ఉమ్మడి కుటుంబాల సంగమం. అలాంటి పల్లెలు కన్నీళ్లు పెడుతున్నాయి. కరువు కాటకాలతో కళ తప్పుతున్నాయి. వలసలతో గ్రామాలు బోసి పోతున్నాయి. బతుకు భారమై ప్రజలు ఊరికి దూరమవుతున్నారు. ఉన్న ఊరిని కన్నవాళ్లను వదిలేసి ఉపాధి వేటలో ప్రజలు నిమగ్న మవుతున్నారు. వివరాల్లోకి వెళితే.... మండలంలోని ఉరుకుంద గ్రామంలో గురువారం 20 కుటుంబాల ప్రజలు పట్టణాలకు వలస వెళ్లారు. చేయడానికి స్థానికంగా పనులు లేకపోవడంతో ఏదో కూటి కోసమైనా పనులు దొరుకుతాయని పట్టణాలకు వలస వెళ్తున్నామని వ్యవసాయ కూలీలు వాపోయారు. కనీసం తాము కాస్త తిని ఇంటికి మిగతా 2లో


ఉరుకుంద నుంచి పట్టణాలకు మూటా ముల్లా సర్దుకొని వాహనంలో బయలుదేరేందుకు సిద్ధంగా ఉన్న దృశ్యం

## జడ్పీ ప్రతిష్ట పెంచడానికి పని చేస్తా

- 77 చెరువుల ప్రారంభం గొప్ప మైలు రాయి
- జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి
- రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కటింగ్
- పలువురు అభినందనలు


కేక్ కట్ చేస్తున్న జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్మన్ పాపిరెడ్డిని అధికారులు, సిబ్బంది, అభినందనలు తెలిపారు. కేక్ కటింగ్ కార్యక్రమానికి జడ్పీ సీఈవో నాసరరెడ్డి, అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకోవడానికి జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యేలకు, అధికారులకు, సిబ్బందికి, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. తన మీద నమ్మకంతో మిగతా 2లో


పల్లెవెలుగు

## ఒక అడుగు ముందుకు... రెండు అడుగులు వెనక్కి..!

- మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం
- సాధ్యాసాధ్యాలపై ప్రభుత్వం మల్లగుల్లాలు
- నివేదికలు సిద్ధం చేసి పంపిన అధికారులు

**కర్నూలు, సూర్య ప్రతినిధి:** మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు ఒక కొలిక్కి రాలేదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఆర్టీసి అధికారులు సీఎంవోకు నివేదికలు పంపారు. దీనిపై నిర్ణయం తీసుకోవాల్సిన ముఖ్యమంత్రి జగన్ అధికారులు, పార్టీ ముఖ్యనేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడవుతోంది. మహిళకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు మిగతా 2లో

## కోడుమూరు చీరల ద్వారా కేంద్ర ప్రభుత్వ స్థాయిలో కర్నూలు జిల్లాకు ప్రశంసలు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కోడుమూరు చీరల ద్వారా కేంద్ర ప్రభుత్వ స్థాయిలో కర్నూలు జిల్లాకు ప్రశంసలు వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులు, ఆయుష్మాన్ కార్డులు ప్రజలకు అందజేసి వారి ఆరోగ్యాలు బాగుండేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. గురువారం వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా మిగతా 2లో


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

# పురంధేశ్వరిని కలిసిన భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ బిజెపి బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరిని గురువారం విజయ వాడలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఆళ్లగడ్డలో ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉండాలని పురంధేశ్వరి తనను ఆదేశించారని భూమా కిషోర్ రెడ్డి తెలిపారు.


బిజెపి చీఫ్ పురంధేశ్వరి కలిసిన కిషోర్ రెడ్డి

# వైఎస్.షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీ బలపడుతుంది

**– జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బాబురావు**

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** వైఎస్ షర్మిల రాకతో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బాబురావు అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు దామోదరం రాధాక్రిష్ణ, బతుకున్న, లాజరస్, మహబూబ్‌మున్నా, యజాస్‌అహ్మద్, ఖాద్రిపాష పాల్గొన్నారు.


సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

# మాజీ ఎమ్మెల్యే బీసీ సహకారంతో ఖవ్వాలి కార్యక్రమం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని పాతబస్టాండు సమీపంలో వెలిసిన హజరత్ సయ్యద్ సిద్ధిఖి జలాల్ రహమతుల్లా అలైహి శ్రీ హజరత్ సయ్యద్ బరి యుద్దీన్ షాఖాద్రీ రహ మతుల్లా అలైహి శ్రీ హజరత్ సయ్యద్ మీర్ హాషీమ్ అలీ ఉరఫ్ డెహెలీ వాలె సాహేబ్ రహమతుల్లా అలైహి ఉరుసు సందర్భంగా ఏర్పాటు చేసిన ఖవ్వాలి కార్యక్రమానికి బనగానపల్లె మాజీ శాసన సభ్యుడు బీసీ జనార్ధన్ రెడ్డి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించడంతో వారికి ముస్లీం సోదరులు కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఖవ్వాలి సింగర్‌లకు షాలువాలు కప్పి సత్కరిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ హుసేన్ నియాజి, రోషణ అహ్మద్ హుసేన్ , మహబూబ్ బాషా, అబ్దుల్ ఖాదర్, మహమ్మద్ రఫీ, జాఫర్ హుసేన్, నసీర్ హుసేన్, అమీర్ జాన్, ఖాజా ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.


ఖవ్వాలి సింగర్స్‌ను సత్కరిస్తున్న దృశ్యం

# ఇచ్చిన హామీని సీఎం నిలబెట్టుకున్నారు

**– కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, నగర మేయర్ బి.వై.రామయ్య**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో పింఛన్ దారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. నగరంలోని మున్సిపల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో గురువారం వైఎస్సార్ పెన్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్ర హర్షవర్ధన్‌రెడ్డి, నగర అధ్యక్షురాలు సత్యానారాయణమ్మ, నగర కమిషనర్ భార్గవతేజ, అడిషనల్ కమిషనర్ పివి.రామలింగేశ్వర్, కార్పొరేటర్లు, వైసీపీ ముఖ్యనాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వై.ఎస్.జగన్‌కే దక్కుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ. 3వేలు పింఛన్ అందజేస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు మరోసారి పట్టం కట్టాలని వారు కోరారు.


పింఛన్ అందజేస్తున్న దృశ్యం

# లే అవుట్ల పై చర్యలు తీసుకోవాలి.. టీ.నాగరాజు

**పాములపాడు, మేజర్ న్యూస్ :** అక్రమ లేఅవుట్లపై ప్రభుత్వం కొరడా ఝులిపిస్తున్నా అధికారులు మాత్రం మత్తు వదలడం లేదు. దీంతో రీయల్ ఎస్టేట్ వ్యాపారులు మాయమా టలతో అమాయకులైన ప్రజలకు అక్రమ లేఅవుట్లలోని ప్లాట్లు అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. తీరా అది అక్రమ లేఅవుట్లని తెలుసుకొని లబోదిబోమంటున్నారు. అప్పటికే 4వ వంతు నగదు తీసుకొని అగ్రిమెంట్ రాసి ఇస్తున్నారు. ఇలా పాములపాడు మండల కేంద్రంలో అక్రమ వ్యాపారం సాగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం, లేదని ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం ఇక్కడ మాములైపోయిందని వైసిపి నాయకులు టిఎన్ ఆర్ నాగరాజు అన్నారు. అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకుంటామని అధికారుల ప్రకటనలు మాటలకే పరిమితం కావడంతో రియల్ వ్యాపారులు రెచ్చిపోతున్నారు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి రిజిస్ట్రేష న్ కోసం ఆరు నెలలు ఏడాది. సమయం ఇస్తున్నారని రియల్ వ్యాపారులు బ్రోకర్లకు కమీషన్ ఎరగా చూపుతూ అక్రమ వ్యాపారం చేస్తున్నారు. ఇదేమని అడిగే వారు లేకపోవ దంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ జేబులు నింపుకుంటున్నారని అన్నారు. అక్రమ లేఅవుట్లపై ప్రజలకు అవగాహన లేక నష్టపోతున్నా రని ఆయన గుర్తు చేశారు అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై మండిపడ్డారు.


టిఎన్ఆర్ .నాగరాజు

# ఏకాగ్రతతోనే ర్యాంకులు సాధ్యం.. డాక్టర్ శిరిగిరెడ్డి జయా రెడ్డి

**కర్నూలు,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించాలంటే ఏకాగ్రత తప్పనిసరి అని ప్రముఖ హిప్నా తెరపిస్ట్ ,కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ డాక్టర్ శిరిగిరెడ్డి జయారెడ్డి పేర్కొన్నారు.ప్రపంచ హిప్నాసిస్ దినోత్సవం సందర్భంగా గురువారం కల్లూరు లోని శ్రీ ఆదిత్య విద్యా నిలయంలో హిప్నోసిస్ కార్యక్రమాన్ని కరెప్పాండెంట్ వాసుదేవయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగాడాక్టర్‌శిరిగిరెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉండే విద్య ఒత్తిడి సమస్యలు, పెద్ద వారిలో ఉండే మానసిక సమస్యలు కూడా హిప్నాసిస్ ద్వారా తొలగించవచ్చున్నారు. 1734 నుంచి 1950వరకు ఎంతో మంది వైద్యనిపుణులు, శాస్త్రవేత్తలు హిప్నాసిస్ పైప్రయోగాలు చేశారనీ.. వారి ప్రయోగాలు వల్ల హిప్నాసిస్ రుజువు కావడంతో మానవునిమనుగడకు ఎంతో ఉపయోగపడి ఒదన్నారు. హిప్నాసిస్ వల్ల ప్రయోజనాలు రుజువు కావడంతో అమెరికన్, బ్రిటన్ మెడికల్ కౌన్సిల్ 1958, 1995లో వైద్య పరంగా చట్టబద్ధత కల్పించారన్నారు .అనంతరం జయారెడ్డి విద్యార్థులకు హిప్నాసిస్ ద్వారా ఏకాగ్రత, పట్టుదల అంకితభావం ఎలా మెరుగుపరచుకోవచ్చు అనే అంశం పై అవగాహన కల్పించారు. అనంతరం శ్రీ ఆదిత్య విద్యా నిలయం కరస్పాండెంట్ వాసుదేవయ్య, కె.వి.ఆర్ హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రమశిక్షణ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మీనాక్షి,కవిత,ఫజియా పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న శిరిగిరెడ్డి


విద్యార్థినికి హిప్నాసిప్ చేస్తున్న డాక్టర్

# వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం..తిక్కారెడ్డి



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వా పాలనలో అభివృద్ధి శూన్యం అని అంతే కాకుండా జగన్మోహన్ రెడ్డి పాలనలో అవినీతి, దౌర్జన్యం, మద్యం, ఇసుక, భూకబ్జా దందాలు మితి మీరి పోయిందని అలాగే శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని మంత్రాలయ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి. రాష్ట్ర తెలుగు రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డిలు పేర్కొన్నారు.గురువారంపెద్దకడుబూరుమండల పరిధిలోని రాగిమాన్ దొడ్డి గ్రామంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమంలోవారు పాల్గొని ఇంటింటీకి తిరిగి టిడిపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రతి ఒక్క రు టిడిపి పార్టీని ఆదరించాలని కోరారు. అనంతరం వారు పలువురిని ఉద్దేశించి మాట్లాడాతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మేనిఫెస్టో. నవరత్నాలు వంటి పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు.పాదయాత్రలోఉత్తుత్తి మాటలు తప్ప ప్రజలకు చేసిందేమిలేదని వారు తెలిపారు. అలాగే రాష్ట్ర అభివృద్ధి. సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అవుతుందని వారు తెలిపారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో టిడిపిని అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం. తల్లికి వందనం కింద ప్రతి ఏడాది కిరూ 15000. అన్న దాతకు ప్రతి ఏటా రూ20.000 వేలు. కుటుంబానికి ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తామని యువగళం పాదయాత్రలో భాగంగా నిరుద్యోగులకు 3.వేలు భృతిని ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు బాబు రావు. రాఘవేంద్ర స్వామి. మీ సేవా అంజనేయులు.నరసింహారెడ్డి. ప్రతాప్ రెడ్డి. గ్రామ నాయకులు వెంకట్రామిరెడ్డి వెంకటేష్. నరసింహులు. గోవిందు. భాషా. రంజాన్. హనుమేశ్ శప్ప. హనుమంత తదితరులు పాల్గొన్నారు.

# జయహో బీసీ వర్క్‌షాపుకు హాజరైన గండికోట రామసుబ్బయ్య

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడు మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన జయహో బీసి వర్క్‌షాపు కార్యక్రమానికి ప్యాపిలి మండల టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం బీసిలకు చేస్తున్నటువంటి అన్యాయాలను మీరందరూ గ్రామాలకు వెళ్ళి ప్రజలకు వివరించమని ఆదేశించారన్నారు. బీసిలకు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 34 శాతం మొత్తానికి సంస్థలో ఉన్నటువంటి రిజర్వేషన్లను ప్రస్తుత వైసిపి ప్రభుత్వం 24శాతంకు కుదించిందన్నారు. వేలాదిమందికి పదవులు రాకుండా అన్యాయం చేసిందని, అదేవిధంగా 54 బీసి కార్పోరేషన్‌లు పెట్టి వారికి ఒక కుర్చి, ఒక టేబుల్ మాత్రమే ఇచ్చి ఎటువంటి నిధులు ఇవ్వకుండా బీసిలకు తీవ్ర అన్యాయం చేసిందని, ఈ విషయాలన్ని ప్రజల వద్దకు వెళ్ళి వారికి వివరించాలని చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి వలసల రామకృష్ణ, డోన్ మండల టిడిపి అధ్యక్షుడు సలీంద్ర శ్రీనివాసులుయాదవ్‌లు పాల్గొన్నారు.


జయహో బీసి వర్క్‌షాపులో పాల్గొన్న టీడీపీ నాయకులు

# రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్షపై శ్రద్ధ తీసుకోవాలి

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్:** అన్ని మండలాల్లో నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ ఏపీ సెక్రటేరియట్‌లోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, స్త్రీ శిశు సంక్షేమం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ చాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, డీఆర్వో పుల్లయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను పకడ్బందీగా నిర్వహించి రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందిం చాలన్నారు. ప్రజలు వైద్య శిబిరాలకు హాజరయ్యేందుకు వీలుగా ఏఎన్ఎంలు, కమ్యూని టీ హెల్త్ అధికారులు పేషంట్లకు సహకరించాలన్నారు. రెండో విడత జగనన్న సురక్ష క్యాం పులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మూడో విడతలో చేపట్టిన రీ సర్వే పనులను వేగవంతం చేసి స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అంగన్‌వాడీ సేవలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీని ఆదేశించారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్, తదితరులు

# ఆయోధ్య అక్షింతలు పంపిణీ

**– భక్తులకు పంపిణీ చేసిన శ్రీరామ భక్తులు**

**శిరువెళ్ల, మేజర్‌న్యూస్ః** శిరువెళ్ల మండల పరిదిలోని యర్రగుంట్ల గ్రామంలో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు వారు విశ్వ హిందూ పరిషత్ ధార్మిక ఆర్‌యస్‌యస్ సంస్థల ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలను ఎల్లమ్మ పేట, కాపపేట ప్రతి ఇంటికి తిరిగి అయోధ్య రామ అక్షింతలను పంపిణీ చేశారు. జనవరి 22వతేదీన అయోధ్యలో జరుగనున్న శ్రీ రామయ్య విగ్రహ ప్రతిష్టకు సంబంధించిన కరపత్రాలు, రామ మందిర ఆలయ నిర్మాణ ఫొటోను అక్షింతలతో పాటు ప్రజలకు, భక్తులకు పంపిణీ చేశారు. ఈ నెల 22వతేదీన శ్రీరామయ్య విగ్ర ప్రాణ ప్రతిష్ట అభిజిత్ లఘ్నంన సరిగ్గా 12:32నిమిషాలకు ఉంటుందని ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం కూడా ఉంటుందని ఆరోజున ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించి భజనలు, కీర్తనలు రామనామ జపం చేయాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యస్‌యస్ సేవలకులు కొల్లి మహేశ్వర రెడ్డి, కమతం రాజశేఖర్ రెడ్డి, దామోధర్, సత్యం, నాగేశ్వరావు, సంజీవ, లారీ సుబ్బయ్య, శ్రీరామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీ ప్రభుత్వం
# పరిపాలన చేయడంలో విఫలం

- ఇచ్చిన హామీలను నెరవేర్చని జగన్
- నవరత్నాలు అమలు చేయడంలో విఫలం
- టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం పరిపాలన చేయడంలో పూర్తిగా విఫలమైందని టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రైవేట్ లాడ్జీలో విలేకరుల సమావేశంలో జగన్ ప్రభుత్వం నవరత్నాల అమలులో 55శాతం విఫలమైందనే బుక్‌లెట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. చేసింది గోరంత చెప్పుకునేది మాత్రం కొండంత ఆయన దుయ్యబట్టారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండని అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలకు ఒరగపెట్టిందేమి లేదన్నారు. అన్నివర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలను భర్తీ చేస్తామని మాట ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేశాడని విమర్శించారు. ఉద్యోగస్థులకు సీపీఎస్‌ను రద్దు చేస్తానని, చేయలేక ఉద్యోగస్థులకు జీతాలు సరిగా ఇవ్వక వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మద్యపానం పూర్తిగా నిషేదిస్తామని హామీ ఇచ్చారుగాని అమలు చేయలేదన్నారు. వాల్మీకులను ఎస్టీలో చేస్తారని, కానీ చేర్చలేకపోయారన్నారు. ప్రస్తుత మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మూడుసార్లు గెలిచి ప్రజలకు చేసిందేమి లేదన్నారు. అందరూ చంద్రబాబు వైపు చూస్తున్నారన్నారు. రాబోయే కాలంలో టీడీపీ అధికారంలోకి వస్తుందన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురవేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ పన్నాగ వెంకటేష్ స్వామి, ఎంపిటీసీ వెంకటేష్, సీనియర్ నాయకులు ఆశోక్ రెడ్డి, మీడియా కో-ఆర్డినేటర్ విజయరామిరెడ్డి, ఎస్సీసెల్ నాయకులు యేబు తదితరులు పాల్గొన్నారు.


బుక్‌లెట్‌ను చూపిస్తున్న టీడీపీ నాయకులు

## లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్:** నంద్యాల పట్టణంలోని జీవన జ్యోతి అంధుల పాఠశాలలో 12వ వార్షికోత్సవం పురస్కరించుకుని 215 లూయిస్ బ్రెయిలీ జన్మదినం వేడుకలు నిర్వహించారు. లూయిస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రామకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ ప్రపంచానికి అపురూపమైన లిపిని అందించడం ద్వారా అంధుల జీవితాలు ఒక దివ్య తేజస్సుతో వెలగడానికి ఆయన ఆదర్శప్రాయుడు అన్నారు. దాతల సహాయం ఈ పాఠశాలకు ఎంతో అవసరం అని తెలిపారు. వినోపోర్ట్ ఆసుపత్రి వైద్యులు మహబూబ్‌బాషా మాట్లాడుతూ గతంలో చూపులేని వారు హెల్ప్‌మి అని ఇతరుల సహాయం కోరేవారని ఇప్పుడు జీవనజ్యోతి అంధుల పాఠశాల వారు ఎంతో మందికి చూపులేని నిరుపేద అంధులకు ఉచిత విద్య వసతి కల్పిస్తుండడం అభినందనీయమన్నారు. అనంతరం అతిథులు విలువ గల నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అలాగే చీరెలు, బియ్యం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సాగర్, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.


లూయిస్ బ్రెయిలీ అంధుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేకకట్ చేస్తున్న డాక్టర్ రామకృష్ణారెడ్డి

# వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరికపై హర్షం

### - మున్సిపల్ కార్మికులకు మద్దతు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ప్రియతమ మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి తనయ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి చేరడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జగన్‌మోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ మీద అబాండాలు మోపి తన చీకటి వ్యాపారాలు చేయడానికి మోడీతో చేతులు కలిపి దేశాన్ని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాడన్నారు. పార్టీకి దూరంగా ఉన్న నాయకులు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు అందరూ పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు.

**మున్సిపల్ కార్మికులకు మద్దతు:** నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ చేస్తున్న మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్‌రావు, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, జిల్లా కోశాధికారి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రియాజ్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్‌ఖాన్‌లు మద్దతు పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఇచ్చిన హామీలను అసెంబ్లీలో చెప్పిన మాటలను నెరవేర్చాలని, వేతనాలను జీఓ నెంబర్ 7 ప్రకారం అర్హులైన వారికి ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులందరికీ వర్తింప చేయాలన్నారు. అన్ని డిమాండ్ల సాధనకు ఈరోజు జరుగుతున్న చర్చలలో ప్రభుత్వం ముందుకు రావాలని వారు కోరారు.


మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### జై భారత్ నేషనల్ పార్టీ జిల్లా కో ఆర్డినేటర్‌గా
## రేగటి రఘురామిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జై భారత్ పార్టీ నంద్యాల జిల్లా కో ఆర్డినేటర్‌గా రేగటి రఘురామిరెడ్డిని నియమించి బాధ్యతలు అప్పగించినట్లు ఆ పార్టీ వ్యవస్థాపకులు మాజీ జేడీ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా గురువారం రఘురామిరెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా రైతుల సమస్యల మీద పరిశోధన చేసి ఆ సమస్యలకు పెట్టుబడి తగ్గేలా గిట్టుబాటు ధర పెరిగేలా చర్చించినట్లు తెలిపారు. జై భారత్ నేషనల్ పార్టీ అధినేత లక్ష్మీనారాయణను విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి చర్చిస్తూ రైతుల కోసం గత ఐదు సంవత్సరాల పాటు మీరుపడ్డ తాపత్రయం అభినందించాల్సిన విషయం అన్నారన్నారు. ఈసందర్భంగా నియామక ఉత్తర్వులు అందజేసినట్లు తెలిపారు. జై భారత్ నేషనల్ పార్టీ ప్రతిష్ఠతకు విశేష కృషి చేస్తానని ప్రత్యేక హోదా కోసం ప్రతి ఒక్కరూ పొట్టి శ్రీరాములు బ్యాడ్జిలు ధరించాలని తెలిపారు.


జై భారత్ పార్టీ అధినేత మాజీ జేడీ లక్ష్మీనారాయణతో రేగటి రఘురామిరెడ్డి

### భూసర్వే సవరణపై
## 5వ తేది నుండి గ్రామసభలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలో భూసర్వే సవరణలపై ఈనెల 5వతేది నుండి 9వతేది వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ జనార్ధన శెట్టి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని 4 గ్రామాలలో భూసర్వే పూర్తి కావడంతో తప్పు, ఒప్పులు సరిచేయడం, సవరణలు చేయడం కొరకు కమిటీలతో కూడిన గ్రామసభలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. 5వతేదీన బసవాపురం, 6న నందిపల్లి, 8న సీతా రామాపురం, 9న మసీదుపురం గ్రామాలలో ఆయా గ్రామాలలోని సచివాలయాల వద్ద గ్రామసభలు నిర్వహిస్తున్నా మన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.


కార్యాలయంలో మాట్లాడుతున్న తహశీల్దార్ జనార్ధన శెట్టి

## 10వ వార్డులో వైఏపీనీడ్స్ జగన్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలోని 10వవార్డు 24వ సచివాలయంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ అలీఖాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. 24వవార్డు కార్పొరేటర్ యూనిస్‌బాష 24వ సచివాలయం పరిధిలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి సూచించే డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. పార్టీ నాయకులు, సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారధులు ఇంటింటికి తిరుగుతూ వైసీపీ పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధిని వివరించే బుక్‌లెట్లు, కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నజీర్‌అలీఫిరోజ్‌ఖాన్, అలీఖాన్, ఎజాజ్‌అలీ, ఖాదర్, షబ్బీర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కార్పొరేటర్ యూనిస్‌బాష

### సంక్షేమ పథకాలను అందించిన ఘనత
## సీఎం జగనన్నదే : ఎమ్మెల్యే

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం స్థానిక టీ టీడీ కళ్యాణ మండపంలో వైఎస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో పచ్చ కండువాలు కప్పుకున్న వారికే పథకాలు ఇచ్చి అసలైన పేదలు, లబ్ధిదారుల కడుపు కొట్టారని తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పాలనలో పత్తికొండలో జరిగిన అభివృద్ధిని, తన హయాంలో జరిగిన అభివృద్ధిని అంచనా వేసుకొని రాబోయే ఎన్నికల్లో సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం రూ.3వేలకు పెంచిన వైఎస్సార్ పెన్షన్ కానుకను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.


లబ్ధిదారులకు పింఛన్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# అంగన్‌వాడీలను అక్రమ అరెస్టు, నిర్బంధాలు చేయడం దారుణం

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీలను అక్రమ అరెస్టు, నిర్బంధాలు చేయడం దారుణమని ఏపి అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకురాలు శ్రీదేవి జ్యోతి పేర్కొన్నారు. గురువారం 24వ రోజు అంగన్‌వాడీలు సమ్మె నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి, సీపీఎం మండల కార్యదర్శి హనుమంతు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి కృష్ణమూర్తిలు మాట్లాడుతూ, రాష్ట్రంలో అంగన్‌వాడీలపై రోజు రోజుకు ఒక పాదం మోపుతోందన్నారు. ప్రభుత్వం ఎంతమందిని అరెస్టు చేసినా కలెక్టరేట్ ముట్టడిని ఆపలేకపోయారన్నారు. అంగన్‌వాడి సమస్యలను పరిష్కరించకుంటే విజయవాడ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యకర్తలకు ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ రోజు సమ్మె శిభిరంలో ప్రాజెక్టు లీడర్ శ్రీదేవి అనారోగ్యంతో స్పృహ కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కార్యదర్శి రామాంజిని, ఏపి అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు ప్రమీలమ్మ, సరోజమ్మ, విజయలక్ష్మి, విశ్వకుమారి, సజీవమ్మ తదితరులు పాల్గొన్నారు.


సమ్మె నిర్వహిస్తున్న అంగన్ వాడీలు


సమ్మెలో స్పృహ కోల్పోయిన అంగన్‌వాడి నాయకురాలు

## కాంగ్రెస్ పార్టీలోకి వైఎస్.షర్మిల రాకను స్వాగతించిన లక్ష్మీనరసింహ యాదవ్



షర్మిలను కలిసిన లక్ష్మీనరసింహ యాదవ్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె షర్మిల ఏఐసీసీ కార్యాలయంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే , మాజీ ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ, జాతీయ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు , వైఎస్ షర్మిలరాకను కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్ స్వాగతించారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ వైఎస్ షర్మిల తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకై పార్టీలో చేరడం శుభసూచకం అన్నారు. రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా కేంద్రంలో మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇపుడున్న కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ప్రజలను నిట్ట నిలువుగా దోపిడీ చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తానని చెప్పి మోసం చేయడం కడప స్టీల్ ప్లాంట్ పూర్తి చేయకపోవడం కేంద్ర విద్యాలయాలను ఏర్పాటు చేయకపోవడం మొదలైన పునర్విభజన చట్టంలో ఉన్న హామీల అంశాలు నెరవేర్చకుండా తుంగలో తొక్కి ఆంధ్ర ప్రజలను దారుణంగా మోసగించిదన్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ అధికారం వచ్చినప్పటి నుంచి పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలను పెంచి ప్రజలపై పెనుబారం మోపడం దేశంలో నూతన సాగునీటి ప్రాజెక్టులను ఏర్పాటు చేయకపోవడం రైతుల పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించలేకపోవడం ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయకపోవడం దళిత గిరిజన మైనార్టీల పైన దాడులు మహిళలపై అత్యాచారాలు పెరిగిపోవడం దానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మొట్ట మొదటి సంతకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యక హోదా పై చేస్తామని, రైతులకు మూడు లక్షల రూపాయల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ,ఉచిత విద్యుత్ పథకం కొనసాగిస్తామని,వంట గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే ఇస్తామని,ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు పాత పెన్షన్ విధానం అమలు పరుస్తామని తెలిపారు. విభజన చట్టంలోని హామీలన్నీ పూర్తిగా నెరవేరుస్తామన్నారు. రాబోయే రోజుల్లో ఈ బీజేపీ ప్రభుత్వానికి దేశాన్ని మరియు జగన్ రెడ్డి మన ఆంధ్రప్రదేశ్లోనూ పరిపాలించే అర్హత లేదని,అందుకు ప్రజలందరూ ఈ బీజేపీ మరియు జగన్ రెడ్డి ప్రభుత్వాలు చేస్తున్న ఆకృత్యాలను ప్రశ్నించాలన్నారు.

## జిల్లాలో 13మంది సీఐలు బదిలీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:**
జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ పరిపాలనలో భాగంగా జిల్లాలో 13మంది సీఐలను గురువారం బదిలీ చేశారు. వీఆర్‌లో ఉన్న తేజేశ్వర్‌ను ఆదోని వన్‌టౌన్‌కు, డి.గోపిని ఆదోని టుటౌన్‌కు, ఆదోని టుటౌన్‌లో ఉన్న శ్రీనివాసనాయక్‌ను వీఆర్‌కు, మంజునాథ్‌ను ఆదోని పీసీఆర్ నుంచి ఆదోని ట్రాఫిక్‌కు, పార్థసారధిని ఆదోని ట్రాఫిక్ నుంచి వీఆర్‌కు, ఉపేంద్రబాబును కర్నూలు సీసీఎస్ నుంచి వీఆర్‌కు, ఆదిలక్ష్మిని సీసీఎస్ నుంచి వీఆర్‌కు, నాగశేఖర్‌ను సీసీఎస్–3 నుంచి వీఆర్‌కు, లక్ష్మయ్యను కర్నూలు దిశా నుంచి వీఆర్‌కు, కళా వెంకటరమణను దిశా నుంచి వీఆర్‌కు, శ్రీరాములును కర్నూలు తాలూకా పీఎస్ నుంచి వీఆర్‌కు, ఎర్రిషావలిని వీఆర్ నుంచి మంత్రాలయం సర్కిల్‌కు, శ్రీనివాసులును మంత్రాలయం సర్కిల్ నుంచి వీఆర్‌కు బదిలీ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.

## త్వరితగతిన డిస్పోస్ చేసేలా చర్యలు చేపట్టండి



మాట్లాడుతున్న జేసీ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** కలెక్టరేట్‌లోని ఖజానా శాఖ స్ట్రాంగ్ రూమ్‌లో మూడు సంవత్సరాలకుపైగా భద్రపరచిన వస్తువులు(సేఫ్ కస్టడీ ఆర్టికల్స్)ను త్వరితగతిన డిస్పోజ్ చేసేలా చర్యలు తీసకుఓవాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ట్రెజరీ రూమ్‌లో మూడు సంవత్సరాలకుపైగా భద్రపరచిన వస్తువులు(సేఫ్ కస్టడీ ఆర్టికల్స్)పై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లా ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్‌లో మూడు సంవత్సరాలకుపైగా భద్రపరచిన వస్తువులు(సేఫ్ కస్టడీ ఆర్టికల్స్) డిస్పోజ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం జీఓఎంఎస్ నెం.135 మేరకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లో మూడేళ్లకుపైబడిన పరీక్ష పత్రాలు, దేవాదాయశాఖకు చెందిన వస్తువులు, బ్యాలెట్ పేపర్లు, ఖజానా శాఖకు చెందిన చెక్‌బుక్‌లు తదితర వాటిని భద్రపరచడం జరుగుతుందన్నారు. అందులో మూడేళ్లకుపైబడిన వాటిని ఎస్టీలు జాబితాను తయారు చేయడం జరిగిందన్నారు. వాటిని డిస్పోజ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్‌ను కమిటీ సభ్యులతో కలిసి జేసీ పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ టి.సర్కార్, డీఆర్వో మధుసూధన్‌రావు, ట్రెజరీ డీడీ రామచంద్రరావు, ఏటీవో జయలక్ష్మి, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, డీపీవో నాగరాజునాయుడు, జిల్లా రిజిస్ట్రార్ సి.హెచ్.నాగలింగేశ్వరరావు, ఉపాధి కల్పన అధికారి దీప్తి, డీఈవో రంగారెడ్డి, ఎస్టీవోలు కరుణాకన్, సునిల్ పాల్గొన్నారు.

## టీడీపీ ప్రభుత్వంలోనే కార్మిక వర్గానికి న్యాయం జరుగుతుంది: టీజీ భరత్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు సరైన న్యాయం జరుగుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. గురువారం నగరంలోని మౌర్య ఇన్‌లోని ఆయన కార్యాలయంలో టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో టెక్కలి నుంచి కుప్పం వరకు చేపట్టబోయే కార్మిక చైతన్య బస్సు యాత్రకు సంబంధించిన గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు అమలు చేసిన సంక్షేమ పథకాలతోపాటు ఈ ప్రభుత్వంలో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వివరించడం కోసం ఈ కార్మిక చైతన్య బస్సు యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. దీంతోపాటు 2024లో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అమలు చేయబోయే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క కార్మికుడికి తెలియజేయడం జరుగుతుందన్నారు. యువగళం పాదయాత్ర సమయంలో లోకేష్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కలిసి వారి ఇబ్బందులు తెలుసుకున్నారన్నారు. ఈ బస్సు యాత్ర ద్వారా కార్మికులకు ఆయన ఇచ్చిన హామీలను గుర్తి చేసి వారిలో మనోధైర్యం నింపడం జరుగుతుందన్నారు. ఈ నెల 6న రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు యాత్ర ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం టీఎన్‌టీయూసీ గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ పార్లమెంటు అధ్యక్షుడు నరసింహులు, కర్నూలు సిటీ ప్రెసిడెంట్ పాల్‌రాజ్, నేతలు ప్రభాకర్, దశరథరామనాయుడు, చెన్నకేశవులు, పుల్లయ్య, రమణరావు, రమణ, రామక్రిష్ణ, పాష, హుసేన్, నాగరాజు పాల్గొన్నారు.

## రూ.6కోట్ల 50లక్షలతో తారురోడ్డు ప్రారంభం

**– దశాబ్దాల కల నేరవేర్చిన ఎమ్మెల్యే**



తారురోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దూదేకొండ నుండి కొత్తపల్లి వరకు రూ.6కోట్ల 50లక్షల వ్యయంతో పూర్తి చేసిన తారు రోడ్డును ఎమ్మెల్యే శ్రీదేవి ప్రారంభించారు. గురువారం ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొత్తపల్లి ప్రజలు తమ గ్రామానికి రహదారి సౌకర్యం లేక దశాబ్దాలుగా ఇబ్బందులుఎదుర్కొంటున్నారని, ఎన్నికల ప్రచారంలో తమ దృష్టికి తీసుకురాగా, దూదేకొండనుండి కొత్తపల్లి వరకు తారు రోడ్డు మంజూరు చేయాలని సీఎంకు తెలపగా, సానుకూలంగా స్పందించి రూ.6కోట్ల 50లక్షలు మంజూరు చేశారన్నారు. కొత్తపల్లిలో తాగునీటి సమస్య పరిష్కారానికి తమవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాసు, మండల కన్వీనర్ కారం నాగరాజు, దూదేకొండ సర్పంచు రెహమాన్, వైస్ ఎంపిపి బలరాముడు, ఎంపిటీసీ నీలకంఠ, కో–అప్షన్ సభ్యులు నజీర్, మాజీ సర్పంచు తిప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి




సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్న బర్డ్స్ విద్యార్థులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ప్రభుత్వం 100 శాతం విద్యార్థులు పాఠశాలలో ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలో స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. బడి మధ్యలో మానుకున్న విద్యార్థుల ఇంటి వద్దకు ఉపాధ్యాయులు అధికారులు వెళ్ళి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పిల్లలను పాఠశాలలకు హజరయ్యేటట్లు చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగా తల్లిదండ్రులను అవగాహన పరిచేందుకు మండలం లోని ముత్యాలపాడు గ్రామ సమీపంలోనిబర్డ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం హెచ్ఎం సింధూర ఆధ్వర్యంలో ముత్యాలపాడు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బర్డ్స్ పాఠశాల విద్యార్థిని- విద్యార్థులు, చదువు విలువ గురించి, ఆటపాటల ద్వారా రోల్ ప్లే, వాటిక, నాట్యంలలో చక్కని సందేశాన్ని ప్రదర్శించారు. తల్లి దండ్రులు బడి మానివేసిన విద్యార్థులను తప్పకుండా పాఠశాలలకు పంపాలని వివరించారు. ఉపాధ్యాయులుబర్నబాస్, సుభాషిణి,భాస్కర్ సుశాంత్, వెంకటేశ్వర్లు. ఖలీల్, బర్డ్స్ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటును జగన్ తట్టుకోలేరు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటును జగన్ తట్టుకోలేరని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ ఇంచార్జి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామ చేస్తున్నారని వైసీపీలోని చాలామంది ఎంపీలు తమ రాజీకీయ భవిష్యత్తు ఎలావుంటుందోనని ఆవేధనతో ఉన్నారన్నారు. ప్రజలను ఎదుర్కొనే ధైర్యం లేక జగన్ ఇప్పటివరకు 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చాదరన్నారు. జగన్‌రెడ్డిని నమ్ముకుంటే రాజకీయ భవిష్యత్తు అంధకారమేనని భావించి పార్టీ మారే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధిలో రాష్ట్రం పదేళ్లు వెనక్కు వెళ్లిందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లికార్జున, రామగోపాల్ రెడ్డి, చంద్రారెడ్డి, హుసేన్, మధార్‌సా తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎన్ఎండీ ఫరూక్

## వైసీపీ పార్టీ త్వరలో మునిగిపోయే నావా లాంటిది



భవిష్యత్తుకు గ్యారెంటీ పత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైసీపీ పార్టీ త్వరలో మునిగిపోయే నావా లాంటిదదని టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వరరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 10,14వ వార్డులలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటించి టీడీపీ ప్రభుత్వం వచ్చాక చేపట్టబోయే సూపర్ 6 పథకాలను గురించి ఆయా వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ 2024 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీ ఎమ్మెల్యేలు వైసీపీకి గుడ్ బై చెప్తున్నారని, ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకుని వైసీపీ నాయకులు రాజీనామా చేస్తున్నారన్నారు. వైసీపీలో చాలామంది ఎంపీలు తమ రాజకీయ భవిత్యం ఎలా ఉంటుందో వారికే అర్థం కావడం లేదన్నారు. ప్రజల నుండి వస్తున్న నిరసనతో వైసీపీ గుడ్ బై చెప్పి పార్టీ మారుతున్నారన్నారు. జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని, రాజీనామా చేసే వారిని పార్టీలో నిలిపెందుకు జగన్‌ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థుల్లో ఓటమి భయం, ఒక్క ఛాన్స్ తో ప్రజల విశ్వాసాన్ని జగన్ రెడ్డి కోల్పోయారన్నారు. ఇప్పటికే 38మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రజలకు భయపడి సొంత సీటులో పోటీ చేసేందుకు సిద్ధంగా లేరని, వీరంతా ప్రజలకు ఏమీ చేయలేదని, వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయం అనే భయంతో ఉన్నారన్నారు. ఓటమి భయంతో కొత్తగా బీసీ నినాదాన్ని లేవనేత్తారని, తెలుగుదేశం పార్టీ నిజమైన బిసిల పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుల్లా సలాం, తురేగల్ నజీర్ అహ్మద్, బందే నవాజ్, అల్తాఫ్, ఇలియాస్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.